01ATP19F_01ATP19F.qxd 19-04-2026 PM 11:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 20 ఏప్రిల్ 2026 పేజీలు : 04

# అన్నదాతల్లో సందిగ్ధత..అధికారులదే బాధ్యత..!

- ప్రాజెక్టు రాకతో పులకరించాలా..భూములు పోతుంటే భయపడాలా..?
- భూసేకరణ ధరపై అన్నదాతల్లో అయోమయం
- 398 ఎకరాల పట్టా భూములు కోల్పోనున్న 264 మంది రైతులు
- కమలపాడు వద్ద రూ.4,676.50 కోట్లతో 950 మెగావాట్ల పీఎస్‌హెచ్‌పీ ఏర్పాటు



కమలపాడు వద్ద నిర్మించనున్న పంపుడ్ స్టోరేజి ప్రాజెక్టు నమూనా



పీఎస్‌పీకి భూ స్థితిని పరీక్షిస్తున్న యంత్రం

తాడిపత్రి, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త): తరతరాలుగా తమకు జీవనాధారంగా ఉన్న భూములను కమలపాడు పంపుడ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టు(పీఎస్‌హెచ్‌పీ)కి భూసేకరణలో భాగంగా కోల్పోతున్న అన్నదాతల్లో ఆందోళన, సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే గుడిపాడు, కమలపాడు, కుందనకోట రెవెన్యూ గ్రామాల పరిధిలో సాగర్ సిమెంట్స్ (బీఎంఎం), అదానీ సిమెంట్స్ (పెన్నా) కర్మాగారాలకు పెద్ద ఎత్తున రైతులు భూములను కోల్పోయారు. ప్రస్తుతం ఈ పీఎస్‌హెచ్‌పీ కోసం దాదాపు 264 మంది రైతులు 398 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములను కోల్పోతున్నందున వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్న తమ భవిష్యత్తుపైన, ప్రభుత్వం చెల్లించనున్న పరిహారంపైన వారిలో సందిగ్ధత నెలకొంది. భూముల వారీగా భూసేకరణపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇచ్చినప్పటికీ తమ భూముల ధరలపై స్పష్టత కొరవడటంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల సమీప గ్రామాల్లో ఓ సిమెంటు కర్మాగారం సేకరించిన ధరలే తమకు చెల్లిస్తారా..లేక



భూమిని కోల్పోతున్న రైతులతో రెవెన్యూ అధికారుల సమావేశం

ప్రభుత్వం నిర్ణయించిన ధరలే చెల్లిస్తారా అనే అయోమయం అన్నదాతలను చుట్టుముడుతోంది.

**:ప్రాజెక్టు రాకతో పులకరించాలా..!**

తమ గ్రామాల పరిధిలో రూ.4,676 కోట్లు వెచ్చించి పెద్ద ప్రాజెక్టు నిర్మిస్తున్నందున సంతోషించాలా..జీవనాధారమైన భూములను కోల్పోతున్నందుకు, ఆశించిన ధర చెల్లిస్తారా లేదా అనే సందిగ్ధతకు మిగతా 4 లో...



















# మహిళల ఆర్థిక స్వావలంబన సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంది

- రఫా రఫా అంటే గుంత తవ్వి భూస్థాపితం చేస్తాం మంత్రి సత్య కుమార్
- రూ.12 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్





సమావేశం లో మాట్లాడుతున్న ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , : సమావేశం లో మాట్లాడుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

గుమ్మఘట్ట ఏప్రిల్ 19 ప్రభాతవార్త

గుమ్మఘట్ట మండలం గోనబావి గ్రామంలో గత కొంతకాలంగా నిలిచిపోయిన బీసీ బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం పునఃప్రారంభించారు. ఈ భవన నిర్మాణాల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.12 కోట్లు మంజూరు చేయడంతో పనులు తిరిగి ఊపందుకున్నాయి. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖీప్రగతి పండుగఖీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు లకు నియోజకవర్గంలో ఘనస్వాగతం లభించింది. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 2.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా గుమ్మఘట్ట మండలం గోనబావిలో జరిగిన బహిరంగ సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కుటుంబ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం ప్రభుత్వం వారికోసం పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, అభివృద్ధి కుంటుపడిందని ఆయన ధ్వజమెత్తారు. విద్యార్థుల మిగతా 4 లో...

# నాలుగు రోజుల్లో ముగ్గురు మిస్సింగ్...?!

- ఇద్దరు వివాహితలు, విద్యార్థిని - ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు







నాగవేణి (ఫైల్ ఫోటో )మిస్సింగ్ , సావిత్రి (ఫైల్ ఫోటో )మిస్సింగ్ , శ్రీజ కుమారి (ఫైల్ ఫోటో )

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కేవలం నాలుగు రోజుల వ్యవధిలో అనంతపురం నగరంలో ముగ్గురు మహిళలు అదృశమయ్యారు. వీరిలో ఇద్దరు వివాహితలు కాగా, ఇంటర్ చదివే విద్యార్థిని కావడం గమనార్హం. వారి జాడ కోసం బాధితులు పరిసర ప్రాంతాల్లో, బంధుమిత్రుల్లో ఎంత గాలించిన వారి ఆచూకీ లభించలేదు. చివరకు చేసేది లేక పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి దాపురించింది.... అయితే పోలీసులకు మాత్రం తలపోటుగా మారింది. వివరాల్లోకి వెళితే ...ఈనెల 13న గుంతకల్ పట్టణ నివాసి కమ్మర నాగవేణి అనే వివాహిత మిస్సింగ్ అయింది. ఈ నెల 12న అనారోగ్య కారణాలతో స్థానిక సర్వజన ఆసుపత్రికి కుమారుడుతో కలిసి వచ్చింది. ఆమెకు మతి స్థిమితము సరిగాలేదు. మరుసటి రోజు 13న మధ్యాహ్నం తన కొడుకు లేని సమయంలో అదృశ్యమైందని బాధితుడు వాపోయాడు. తన తల్లి ఆచూకీ కనిపెట్టాలంటూ టూ టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. అదేరోజు మరో మహిళ అదృశ్యం అయింది. నగరంలోని నాయక్ నగర్ నివాసి మావిళ్ళ సావిత్రి తెల్లవారు జామున ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయినదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. మళ్ళీ రెండు రోజులు గడవకనే మరో ఇంటర్ చదివే విద్యార్థిని మిస్సింగ్ అయింది. ఈనెల 16 న నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షిరిడి నగర్ కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని గొల్లపల్లి శ్రీజ కుమారి అదృశ్యం అయింది. సెకండియర్ ఫెయిల్ అయినదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలపాలంటూ బాధితులు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లె పుట్టి దశాబ్దం..ఇదే మొదటి రహదారి

- ఎన్నికల ప్రచారంలో మాటిచ్చా నిలబెట్టుకుంటున్న - నిధుల వరద....గోరంట్లలో రూ.12 కోట్లతో మరిన్ని రోడ్లు - రూ.కోటి రూపాయలతో పూర్తి చేసిన బీటీ రోడ్డును ప్రారంభించిన మంత్రి సవిత - హాజరైన పలు కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు...పొగాకు సోమశేఖర్, పర్వీన్‌భాను





రిబ్బన్ కత్తిరించి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సవిత , మంత్రిని సన్మానిస్తున్న స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్

గోరంట్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామీణ రహదారుల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నామని రాష్ట్ర బిసి సక్షేమశాఖా మంత్రి సవిత పేర్కొన్నారు. గోరంట్ల మండలం కొండాపురం గ్రామానికి కాంట్రాక్టర్ పొగాకు సోమశేఖర్ దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి ఆదివారం ప్రారంభించారు. దాదాపు 70 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పూర్తవడంతో గ్రామస్తులు మంత్రి సవితకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. గోరంట్ల మండలంలో రహదారులు లేని గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎర్రయ్య గారిపల్లి నుంచి మేరెడ్డిపల్లి వరకు దాదాపు 1.14 కోట్లు, జీవనవాండ్లపల్లి నుంచి కొత్తబోయినపల్లి వరకు 60లక్షలు, కదిరి రోడ్డు నుంచి కొండాపురం వరకు కోటి రూపాయలు, కొత్తపల్లితండా నుంచి బూచేపల్లి తండా వరకు 2.40 కోట్లు, జాతీయ రహదారినుంచి గొల్లపల్లివరకు కోటి రూపాయలు, కరావులపల్లి నుంచి కరావులపల్లి తండా వరకు 60లక్షలతో రహదారులు నిర్మించినట్లు వివరించారు. అదేవిధంగా 8 కోట్లతో బూదిలి వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద 79 పనులను దాదాపు 5.30కోట్లతో పూర్తి చేసినట్లు తెలిపారు. 41 గోకుల్ షెడ్లు నిర్మించగా, అంగన్‌వాడి మరుగుదొడ్లకు 12 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ఆరోగ్య సేవల్లో భాగంగా దాదాపు 2 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఇంకా సాస్కీ నిధులు 12 కోట్ల వ్యయంతో మరిన్ని బీటీ రోడ్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. మల్లాపల్లి-కొత్తపల్లి (2.58కోట్లు), మల్లాపల్లి-కలిగేరి (1.40కోట్లు), మల్లాపల్లి-నార్సింపల్లి (1 కోటి), గోరంట్ల రోడ్డు నుంచి కొలింపల్లి-పెట్లకుంటపల్లివరకు (4.47 కోట్లు), పెరుమాల పల్లి (1.25 కోట్లు), భగవంతపల్లి-చెట్లమొరంపల్లి (2.30 కోట్లు) మార్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి ప్రతిపక్ష వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారు పార్టీ ఉనికి కోసమే వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని అదేవిధంగా నియోజకవర్గంలో వైసిపిలో వలస పక్షులు వస్తుంటాయి, పోతుంటాయని వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పర్వీన్‌భాను, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, జిల్లా కార్యదర్శి నరేష్, నాగేనాయక్, రాగిమేకలపల్లి గంగాధం రెడ్డి, ఎర్రబల్లి పద్మనాభరెడ్డి, కొండాపురం సోమశేఖరశర్మ, గాజుల వేణుగోపాల్, చంద్రశేఖర్, పసుపులేటి శ్రీనివాసులు, రెడ్డిచెరువుకట్ట కృష్ణమూర్తి, కుమార్, నరేష్, రోహిత్, సుభహన్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, కావేరి, పాగుతోట వెంకటేష్, వాల్మీకి వెంకటేష్, గాజుల రమేష్, గుంటిపల్లి నగేష్, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, జయరాం, చింతా భాస్కర్‌రెడ్డి, దేవాంగం శ్రీనివాసులు, రవీంద్రనాయక్, సుబ్బారెడ్డి, రామన్నపల్లి శంకర్‌రెడ్డి, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, కమ్మవారిపల్లి వెంకటేష్, కురవ మల్లికార్జున, నిమ్మల కృష్ణమూర్తిలతో పాటు మండల ఎంపిడిఓ కమలాబాయి, తహశీల్దార్ మధునాయక్, ఇరిగేషన్ డిఈ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడి నేతృత్వంలోనే సాధ్యం: ఎమ్మెల్యే







గురుకుల పాఠశాల పున ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే , సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు , కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కార్యదీక్ష, విజనరీ ఆలోచనల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగాఅభివృద్ధి చెందుతోందని కళ్యాణ దుర్గం ఎమ్మెల్యేఅమిలినేనిసురేంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వవిప్‌కాలువ శ్రీనివాసులు ఆహ్వానంమేరకు రాయదుర్గంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా "ప్రగతిపథం" పేరిట చేపట్టిన పదిరోజుల ఆధ్యాత్మిక ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందడం ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలోని గోనబావి వద్ద గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన బాలికల గురుకుల పాఠశాల భవనాల నిర్మాణ పనులను సుమారు రూ.12కోట్ల వ్యయంతో పునఃప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కూడా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ, రాయదుర్గం కళ్యాణ దుర్గం ప్రాంతాల మిగతా 4 లో...

# కేయాన్స్ అద్విక్‌ను ఆదుకుందాం

టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ





బాలుడు కేయాన్స్ అద్విక్ తల్లి దండ్రులు , ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

లేపాక్షి మండలానికి చెందిన రెండున్నర ఏళ్ల చిన్నారి బాలుడు కేయాన్స్ అద్విక్ కు ప్రాణాంతకమైన అరుదైన వ్యాధి ఎస్ఎంఏ టైప్2 సోకడంతో దీని నివారణకు రూ. 16 కోట్ల విలువైన ఇంజక్షన్ వేయాల్సి ఉండడంతో ప్రజల అందరి సహకారం కోసం హిందూపురంలో ఆదివారం ఉదయం భారీ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ఎమ్మెల్యే పి ఏ లు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి టిడిపి శ్రేణులు వివిధ విభాగాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్న మార్కెట్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. ర్యాలీలో వ్యాధి బారిన పడిన బాలుడితోపాటు తల్లితండ్రులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా వెల్దుర్తి ప్రాంతానికి చెంది న పునర్విక కూడా రూ.16 కోట్లు విలువైన ఇంజక్షన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో శనివారం ఇంజక్షన్ ఇవ్వగా ప్రాణాలు దక్కాయి. ఇదే తరహా ప్రాణాంతక వ్యాధి అద్వక్‌కు రావడంతో ఇటీవల ఎమ్మెల్యే బాలయ్యను బాలుడు తల్లిదండ్రులు కలవగా తప్పక తాను ప్రభుత్వంతో మాట్లాడి సహాయ సహకారాలు అందిస్తామని, మీ వంతు ప్రయత్నాలు కూడా చేయాలని సూచించారు.

ఈ క్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ మనసున్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాలుడు ప్రాణాలు కాపాడేందుకు తమ శక్తి మేర సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పండ్లు తోటను పరిశీలించిన రాష్ట్ర స్థాయి ఉద్యాన అధికారులు.



పండ్ల తోటలను పరిశీలిస్తున్న రాష్ట్ర ఉద్యాన అధికారులు



బెళుగుప్ప,ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి ఉద్యాన శాఖ అధికారులు బెలుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామం రామాంజనేయులు అనే రైతు థాయిలాండ్ , దేశంలో వివిధ అత్యున్నతమైన ఉద్యాన పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తలను సంప్రదించి తనకున్నటువంటి 1.2 ఎకరాలలో సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో ప్రయోగాత్మకంగా వినూత్నంగా ఉద్యాన పంటలను పండించడం జరుగుతుంది.రైతు తన పొలంలో సుమారు మామిడి 300, 15 పనస, జామ 35, అరటి 10, అవకాడో 10, లొంగాన్ 10, సీతాఫలం 20 రకాలు ఇలా వివిధ రకాలైనటువంటి పండ్లతోటను పండించడం జరుగుతుంది, ఇలా ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తూ కొత్త, సాంప్రదాయ వంగడాల సాగు లో ప్రాంతానికి అనుకూలమైన కొత్త రకాలతో పాటు స్థానిక సాంప్రదాయ వంగడాలనుకూడా సాగుచేస్తూ పంటల వైవిధ్యాన్ని పెంచుతు,డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, నాణ్యమైన నాట్ల వినియోగం వంటి పద్ధతులను అనుసరిస్తూ పండిస్తున్నటువంటి రైతును ఆదివార ం రాష్ట్ర,జిల్లా అధికారుల బృందం అభినందించడం జరిగింది. అధికారులు రైతులతోమాట్లాడి పంటల రకాలు, పెరుగుదల, దిగుబడి పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా నీటినిర్వహణ, పురుగువ్యాధుల నియంత్రణ, నాణ్యమైన నాట్లు వినియోగం వంటి అంశాలపై రైతులకు సూచనలుఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించి, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంటల నాణ్యత పెంపు మరియు అధిక దిగుబడులు సాధించేందుకు ఆధునికసాంకేతిక పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,ప్రాజెక్ట్ ఆఫీసర్,ఏపీఎంఐపీ ప్రాజెక్ట్, గుంటూరు, హరినాథ్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, గుంటూరు ఉమాదేవి, జిల్లా ఉద్యాన అధికారి,అనంతపురం, రఘునాథ్ రెడ్డి,ప్రాజెక్ట్ డైరెక్టర్ ( APMIP),అనంతపురం, శ్రీ.చంద్రశేఖర్, జిల్లా ఉద్యాన అధికారి,సత్యసాయి, దేవానంద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, అనంతపురం ధనుంజయ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతపురం, డా. ఎం. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్, ఉద్యాన పరిశోధన స్థానము, అనంతపురం,డా కె. దినేష్ సైంటిస్ట్, ఉద్యాన అధికారి కృష్ణ తేజ, రైతు సేవ కేంద్రం అధికారులు,రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజానీకం తమ వివరాలను నమోదు చేసుకోవాలి

## - మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా

గుత్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన జనాభా గణన కార్యక్రమంలో భాగంగా ప్రజానీకం స్వచ్ఛందంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా సూచించారు. ఈనెల ఆఖరిలోగా ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకుని వచ్చే నెల ఇంటి వద్దకు వచ్చే సచివాలయ సిబ్బందికి ఎస్సీ ఐడినెంబర్ తెలపాలన్నారు. అదేవిధంగా ప్రజలు ముందస్తుగా పన్నులు చెల్లించి రాయితీపొందాలని పేర్కొన్నారు. తద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బంది ప్రచారం చేస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీ బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

కనేకల్లు ఏప్రిల్ 19 ప్రభాత వార్త



శ్రీ బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వాహిస్తున్న సభ్యులు

కనేకల్ పట్టణంలో ఆదివారం శ్రీ బసవేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్ట వేలాదిమంది లింగాయత్ సామాజిక వర్గానికిచెందినసభ్యులమధ్య ఘనంగా నిర్వహించారు, కనేకల్ పట్టణంలోని ఎదురుబసవన్నగుడి దగ్గర నూతనంగా నిర్వహించిన శ్రీ శ్రీబసవేశ్వర స్వాముల వారి ప్రతిష్టాపనకు వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలోన శ్రీ చిక్కనేశ్వర స్వామి గుడి దగ్గర నుండి పూర్ణ కలశములతో మరియు వీరఘాసి వీరభద్ర నృత్యాలతో బసవేశ్వర ధ్వజములతో శోభ యాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి స్వామీజీల ప్రముఖుల ఆధ్వర్యంలోనూ స్వామివారికి పూర్ణ కుంభాభిషేకం నిర్వహించారు శ్రీ బసవేశ్వర స్వామి విగ్రహాలు ప్రతిష్టాపన మహోత్సవమును ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీర శైవ సంఘం గురువులు కళ్యాణ స్వామి శివ శాంత వీరస్వామి సుచిత్రము నుండి కమ్మరి చెడు నుండి చెనవీర స్వామి ఆచార్యులు మహాస్వామి,విశ్వనాథ ,తరిగల మటం మృత్యుంజయ శాస్త్రి మరియు ఆంధ్రప్రదేశ్ వీరశైవ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి తుల్జాపూర్ స్వప్న, దండిన శివానంద, తెలుగుదేశం నాయకులు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ మెంబర్ అఖిల భారత వీరశైవ మహాసభ మెంబర్ మరియప్ప, తెలుగుదేశం నాయకులు వీరశైవ లింగాయత్ సంఘం వారు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాంనగర్ శ్రీ సీతారాముల దేవాలయంలో మండల పూజ మహోత్సవం

కనేకల్లు ఏప్రిల్ 19 ప్రభాత వార్త

మండలకేంద్రంలోరామ్‌నగర్ ప్రాంతంలో నూతనంగా వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రారంభమై ఈరోజుకు అనగా 19 వ తేదీ ఆదివరము రోజుకు నలభై ఒక్క(41) రోజులు పూర్తిఅయిన సందర్భంగా మండల పూజా కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అభిషేక, పూజాలు నిర్వహించి తదుపరి గణపతి, వాస్తు, సుదర్శన, హోమములు నిర్వహించి తీర్థ ప్రసాదముల, అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు, పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న భక్తులు

# అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన పెంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం జతిన్ మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ వార్డు, ఎలక్ట్రికల్ ప్యానల్, జనరల్ వార్డులలో విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులు ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ నాయక్, శ్రీనివాసులు, రంజిత్ కుమార్, సురేష్ కుమార్, అశోక్, ప్రేమ్ కుమార్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త మృతి నివాళులర్పించిన మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 19 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఎర్రకొండాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ లక్ష్మన్న అనారోగ్యం తో మృతి చెందడం పట్ల పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ఆదివారం లక్ష్మన్న నివాసానికి చేరుకున్నారు. లక్ష్మన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శ్రీరాములు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమన్నారు. లక్ష్మన్న కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వెంకటేశులు, డీలర్ గొల్ల రామన్న,రాజశేఖర్ ఆది శివమూర్తి శ్రీకాంత్ స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని లక్ష్మన్నకు తుది నివాళులు అర్పించారు.

# కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించరా.?...

## ఆప్ నేత వెంకట రమణబాబు.

రాయదుర్గం టౌన్ ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):

పురపాలక సంఘ పరిధిలోని 31 వార్డు బైలాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో పురపాలక సంఘ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆప్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటరమణ బాబు మండిపడ్డారు. ఆదివారం కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజలతో మమేకమై పరిశీలించారు. ప్రజలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు . దాదాపు సంవత్సరాలు నుండి ఇక్కడ కాలువలు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని డ్రైనేజీ వాటర్ రోడ్లపై రావడంతో దుర్వాసన గురవుతున్నామని విష పురుగులు సంచరించడం తో ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆందోళన ఆందోళన చెందుతున్నట్లు ప్రజలు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులు అభివృద్ధి చెందుతున్న ఈ వార్డు ప్రజలకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదని బాబు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడికి వచ్చి ప్రజలు పడుతున్న సమస్యపై పరిష్కరించాలని బాబు అధికారులను కోరారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించారు

డి.హిరెహాళ్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త



తాగునీటికి బోరు వేస్తున్న దృశ్యం

తాగునీటి ఎద్దడి నివారణ కోసం ఎంపీటీసీ మల్లికార్జున ఆధ్వర్యంలో తాగునీటి బోరు తవ్వించి విద్యుత్తు మోటారు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందించారు. ఆదివారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామంలో ప్రజలు తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొంటుండగ ఎంపీటీసీ పంచాయతీ ప్రత్యేక అధికారి బలరాంరావు దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక అధికారి సమస్య పరిష్కారం కోసం శ్రీకారంచుట్టి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ కు సమస్యను వివరించి తక్షణం గ్రామ ప్రజలకు తాగునీరు అందించి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఏఈ వెంటనే గ్రామానికి వెళ్లి సమస్యను పరిశీలించి పంచాయతీ నిధులు రూ. 2.50 లక్షలు వెచ్చించి బోరు బావి తవ్వించి విద్యుత్ మోటారు, గ్రామంలోకి పైపులైన్లు ఏర్పాటుచేయించి రెండు రోజుల్లో ప్రజలకు తాగునీటిని సరఫరాచేశారు. వేసవికాలంలో ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కోకుండ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి సమస్యను సమస్యను పరిష్కరించినందుకు ఎంపీటీసీ కృతజ్ఞతలు తెలిపారు.




పైపులైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

# గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి కమ్మన్న

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 19 ప్రభాతవార్త



తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. కమ్మన్న ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ పన్ను వివరములు అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయిలు వెంటనే వసూలు చేయుటకు కృషి చేయవలెనని, తెలియజేశారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయ పనితీరు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలనితెలియజేశారు.అదేవిధంగా గ్రంథాలయ పాఠకులు కార్యదర్శి గ్రంథాలయమునకు కొత్త భవనం నిర్మించాలని కోరారు దానికి ప్రతిస్పందనగా కార్యదర్శి గారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు అందిన వెంటనే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ అనుమతితో కొత్త భవనం నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి బి. ఎర్రిస్వామి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంకు రానున్న కాలవ



మాట్లాడుతున్న తెదేపా మండల కన్వీనర్

డి.హిరెహాళ్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన డి.హిరెహాళ్ మండలం కాదలూరు గ్రామంలో తన స్వగృహంలో మాట్లాడుతు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన పురస్కరించుకొని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన చెప్పారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలవ ఆధ్వర్యంలో గత 10 రోజులగ ప్రగతి పండుగలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో దాదాపుగా రూ.6 కోట్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ ప్రారంభించనున్నారని ఆయన వివరించారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం అనంతరం సాయంకాలం 5 గంట లకు గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే కాలవ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, రైతులకు కుటుంబ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు తదితర అంశాలపై ఆలవ ప్రసంగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగ ఎంపీ బి.కె.పార్థసారథి, ప్రభుత్వ సలహాదారు షరీఫ్, రాప్తాడు శాసన సభ్యులు పరిటాల సునితమ్మ పాల్గొననున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ మద్దతుదారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భానుడు భగభగ.. నీడే నిధిగా మారిన కాలం!

## తీవ్ర ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

## - చల్లని చోటు కోసం పరుగులు, తాగునీటి కోసం తంటాలు

## చల్లని మినరల్ వాటర్ బాటిల్స్‌కు పెరిగిన డిమాండ్

## ప్రజలను అప్రమత్తం చేసే దిశగా వైద్యులు చొరవ చూపాలంటున్న ప్రజలు

శెట్టూరు,ఏప్రిల్ 19 ప్రభాతవార్త




ప్రస్తుతం మండుతున్న ఎండలు ప్రజల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. భానుడు భగభగ మండుతుండటంతో మధ్యాహ్న వేళ బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో రోడ్లు పొగలు కక్కుతున్నట్టు కనిపిస్తుండగా, చెట్లు, షెడ్లు, భవనాల నీడలు ప్రజలకు నిధిలా మారిపోయాయి. పట్టణాల నుంచి గ్రామాల వరకు ఎండల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పనుల కోసం బయటకు వెళ్లాల్సిన కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న సమయంలో రోడ్లపై రాకపోకలు గణనీయంగా తగ్గిపోవడంతో జనజీవనం నెమ్మదించిపోయింది. ఆటో డ్రైవర్లు, వ్యాపారులు కూడా కస్టమర్లు లేక నష్టాలను చవిచూస్తున్నారు. ఇక తాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారింది. చల్లని నీటి కోసం ప్రజలు దుకాణాల వద్దకు చేరుతుండగా, మినరల్ వాటర్ డిమాండ్ భారీగా పెరిగింది. పల్లెల్లో బోర్లు ఎండిపోవడం, నీటి సరఫరా లోపించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. మొత్తానికి, భానుడు తన ప్రతాపాన్ని చాటుకుంటూ ప్రజలను పరీక్షిస్తున్న ఈ కాలంలో, చెట్టు నీడ, చల్లని గాలి, ఒక గ్లాసు నీరు కూడా అమూల్య సంపదగా మారింది. వేసవి వేడి తగ్గే వరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మెగా రక్తదాన యజ్ఞానికి విస్తృత స్పందన కల్పించాలి

## టిడిపి నేత దేవినేని అవినాష్ పిలుపు



ప్రజా వేదికలో నిర్వహించిన రక్తదాన ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తున్న టిడిపి నేత దేవినేని అవినాష్

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం నిర్వహించనున్న మెగా రక్తదాన యజ్ఞాన్ని విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని టిడిపి నాయకుడు దేవినేని అవినాష్ పిలుపునిచ్చారు. ఆదివారం కళ్యాణదుర్గం రూరల్ మండల పరిధిలోని ప్రజా వేదికలో నిర్వహించిన రక్తదాన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నాయకత్వంలో ప్రత్యేక ఏర్పాట్లతో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయతీ నుంచి యువత, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఒక కుటుంబానికి ప్రాణం పోసినట్లవు తుందని, సమాజానికి సేవ చేయడానికి ఇది ఉత్తమ మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ దేవి దేవతలను దూషిస్తే సహించేది లేదు - బొట్టు ప్రసాద్

కనేకల్లు ఏప్రిల్ 19 ప్రభాతవార్త



బొట్టు ప్రసాద్

సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఉద్దేశపూర్వకంగా హిందువులను అవమానించేలా హిందూ దేవి దేవతలను పదేపదే విమర్శిస్తూ హిందువులు దేవుళ్ళుగా కొలిచే శ్రీరామ లక్ష్మణ సీత మొదలగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, హిందూ మతాన్ని సంస్కృతిని అవమానించి అగౌరవపరిచిన సినీ నటుడు ప్రకాష్ రాజ్ పై క్రిమినల్ క్రియేషన్ నమోదు చేయాలని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కరుడుగట్టిన హిందూవాది బొట్టు ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బొట్టు ప్రసాద్ మాట్లాడుతూ హిందువులైన ముస్లిం క్రైస్తవుల ఏ మతమైనా ఎవరు దేవుడు వాళ్ళు ఇష్టంగా పూజించవచ్చు అనవసరంగా ఎదుటివారి దేవుళ్లను అవమానపరిచేలా మాట్లాడడం దూషించడం చేసేవారికి ఏ కులమైనా ఏ మతమైనా ఎవరైనా సరే అలాంటి వాళ్లని దేశం నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో అన్ని కులాలు మతాలతో అక్కున చేర్చుకునే ఉంది అలాంటి మతాల కులాల మధ్య చిచ్చుపెట్టేలా ఎవరు ప్రయత్నించైనా ఉపయోగించేది లేదన్నారు

# ఘనంగా వైసిపి నేత వేణురెడ్డి జన్మదిన వేడుకలు

## భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు



వేణు రెడ్డికి కేక్ తినిపిస్తున్న దీపిక

హిందూపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త



బొకే అందిస్తున్న మైనారిటీ నేత ఫారుక్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి జన్మదిన వేడుకలు హిందూపురంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం సూగురు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పార్టీ నాయకులు ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సేవా మందిరంలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు సాయంకాలం పార్టీ కార్యాలయం ఆవరణలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి ప్లెక్సీలతో నింపివేశారు. ఈ సుందరంగా ఏర్పాటు చేసిన భారీ కేకును వేణు రెడ్డి కట్ చేసి తన సతీమణి, అసెంబ్లీ ఇన్చార్జ్ దీపికకు, పార్టీ కార్యకర్తలకు తినిపించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ గజమాలతో వేణురెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జై జగన్.. జై వేణురెడ్డి నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. మాజీ వైస్ చైర్మన్ జెబీవుల్లతోపాటు ఫారుక్, మాజీ కౌన్సిలర్లు, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్, పట్టణ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కార్మికుల ఖాతాల్లోకి రెండు నెలల జీతం

## - సమ్మె విరమించి విధుల్లో చేరిన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు



కార్మికులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ఉరవకొండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రత్యేక చొరవతో కార్మికుల బ్యాంకు ఖాతాల్లోకి రెండు నెలల జీతం జమ చేయడంతో వారు సమ్మె విరమించారు. 9 నెలల పెండింగ్ జీతాలు, దాదాపు 35 నెలల పీఎఫ్ బకాయిల విడుదల డిమాండ్‌తో ఈనెల 15వ తేదీ రాత్రి నుండి శ్రీరామిరెడ్డి కార్మికులు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ సంబంధితశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు నెలల జీతం కార్మికుల ఖాతాల్లోకి జమ చేయించారు. ఈక్రమంలోనే శనివారం రాత్రి నుండి కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరారు. దీంతో కార్మికులు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణదుర్గంలో ఉద్యాన శాఖ అధికారుల పర్యటన

## పలు పండ్ల తోటలను పరిశీలించి రైతులకు అవగాహన

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి ఉద్యానశాఖఅధికారులు ఆదివారంకళ్యాణదుర్గం మండలంలోని ఒంటిమిద్దె, బోయలపల్లి, గుబనపల్లి గ్రామాలలో ఉద్యాన పంటల క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పలు ఆధునిక పద్ధతులతో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు అందించారు. ఒంటిమిద్దె గ్రామానికి చెందిన తిమ్మరాజు రైతు క్రాప్ కవర్ ఉపయోగించి సాగు చేస్తున్న కర్బూజా తోటను అధికారులు పరిశీలించారు. క్రాప్ కవర్ వినియోగం ద్వారా సుమారు 30 రోజుల పాటు రసం పీల్చే పురుగులను అరికట్టి వైరస్ వ్యాప్తి నివారించవచ్చని, అలాగే మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఇది తోడ్పడుతుందని వివరించారు. అదనపు స్ప్రేయింగ్ అవసరం లేకుండా ఖర్చు తగ్గి, మంచి దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. గూబనపల్లి గ్రామంలో షెడ్ నెట్ కింద మినీ స్ప్రింక్లర్స్, రాత్రిపూట లైట్ల వినియోగంతో కృష్ణమూర్తి రైతు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించారు. అలాగే బోయలపల్లి గ్రామంలో రమణ రైతు సాగు చేస్తున్న అవకాడో తోటను సందర్శించి, తక్కువ నీటితో అధిక లాభాలు అందించే వాణిజ్య పంటగా దీని ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. పర్యటనలో అధికారులు రైతులతో పరస్పరం మాట్లాడి పంటల రకాలు, పెరుగుదల దశలు, దిగుబడి పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా నీటి నిర్వహణ, పురుగువ్యాధుల నియంత్రణ, నాణ్యమైన నాట్ల వినియోగంపై విలువైన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు తెలియజేసి, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధిక దిగుబడులు సాధించేందు కు ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్ ఆఫీసర్, ఏపీఎంఐపీ, గుంటూరు), హరినాథ్ రెడ్డి (అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, గుంటూరు), శ్రీమతి ఉమాదేవి (జిల్లా ఉద్యాన అధికారి, అనంతపురం), రఘునాథ్ రెడ్డి (ప్రాజెక్ట్ డైరెక్టర్, ఏపీఎంఐపీ, అనంతపురం), చంద్రశేఖర్ (జిల్లా ఉద్యాన అధికారి, సత్యసాయి), దేవానంద్ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్), ధనుంజయ (అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్), డా. ఎం. తిరుపతి రెడ్డి (ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్), డా. కె. దినేష్ (సైంటిస్ట్), ఉద్యాన అధికారి కృష్ణ తేజ, రైతు సేవ కేంద్రం అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు



ఉద్యానవన తోటను పరిశీలిస్తున్న రాష్ట్ర స్థాయి ఉద్యాన శాఖ అధికారులు

03ATP19_03ATP19.qxd 19-04-2026 PM 11:25 Page 1



## ఫ్యాప్టో మూడవ దశ పోరాటం
### - ఏప్రిల్ 25న విజయవాడలో రిలే నిరాహార దీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన ఫ్యాప్టో అత్యవసర సమావేశంలో ఫ్యాప్టో మలిదశ పోరాటంలో భాగంగా ఏప్రిల్ 25వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ యందు తలపెట్టిన రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయుటకు తగు సన్నాహక ఏర్పాట్లు గురించి చర్చించి పాంప్లెట్స్‌ను ఆవిష్కరణ చేశారు. విజయవాడలో ధర్నా చౌక్ యందు ఏప్రిల్ 25వ తేదిన అనంతపురం జిల్లా నుండి 200 మందికిపైగా ఉపాధ్యాయులు పాలొనునట్లు ఆయా సభ్య సంఘాల భాధ్యులు అందరూ బాధ్యత వహించునట్లు నిర్ణయం చేశారు. 12వ పి.ఆర్.సిని ఏర్పాటు చేసి, 30 మధ్యంతర భృతి ప్రకటించి, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థిక ఆర్థికేతర సమస్యలు పరిష్కరం అయ్యేవరకు రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపునిచ్చే అన్ని కార్యక్రమాలు చేపట్టుటకు కట్టుబడి ఉంటామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో సభ్యులు రమణారెడ్డి, వెంకట రత్నం,కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శంకరమూర్తి,రాష్ట్ర కార్యద ర్శిలు, సూరీడు, వెంకటసుబ్బయ్య, గోవిందరాజులు, పాల్గొన్నారు.



నిరసన పాంప్లెట్లను విడుదల చేస్తున్న దృశ్యం

## 21న షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి సమీక్ష సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై సమీక్ష సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సమావేశానికి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అధ్యక్షులు, కార్యదర్శి, ఐదుగురు గౌరవ సభ్యులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వినతులు స్వీకరించడం కూడా జరుగుతుందని తెలిపా రు. కావున జల్లాలో ఉన్న అన్ని షెడ్యూల్డ్ కులముల సంఘాల నాయకులు వారు, ప్రజలు ఏవైనా వినతులు ఉన్నాయెడల గౌరవ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల కమిషన్ వారికి సమర్పించవచ్చు. సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు తమ వద్ద ఉన్న అన్ని రికార్డులు, తాజా సమాచారంతో ఈ సమావేశానికి హాజరు కావాలని సూచించారు. 21న జిల్లా రెవెన్యూ భవనం, కలెక్టర్ వారి కార్యాలయంలో ఉదయం 10:00 నుంచి 1:00 వరకు అర్జీలు స్వీకరించ డానికి, మధ్యాహ్నం 2:00 జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎంజెపి ఇంటర్మిడియెట్ ప్రవేశ పరీక్షకు 131 గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని రెండు మహాత్మాజ్యోతి బాపూలే బిసి గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంజెపి ఆర్జెసి సిఇటి-2026 ఇంటర్మిడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షలో మొత్తం 776 మంది విద్యార్థులకుగాను 645 మంది విద్యార్థులు హాజరయ్యారు. 131 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలోని రెండు కొనకొండ్ల, నార్పల మహాత్మాజ్యో తిభాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఎక్కడ ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రవేశ పరీక్ష జపరిగిందని ప్రిన్సిపాల్ జి.అస్రత్‌వలి ప్రకటనలో తెలిపారు.


ఎంజెపి ఇంటర్మిడియెట్ ప్రవేశ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

## రౌడీయిజం చేస్తే ఊచలు లెక్కపెట్టాల్సిందే

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త

గుండాయిజం, రౌడీయిజం చేస్తే కటకటాల పాలు కావాల్సిందేనని పోలీసులు అధికారులు వార్నింగ్ ఇచ్చారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగినవారు, ట్రబుల్ మాంగర్స్, చెడు నడత కలిగిన వారికి ఆయా స్టేషన్లకి పిలిపించి పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. సమాజంలో గౌరవంగా బ్రతకాలని, సమాజానికి తలవంపులు తెచ్చిపెట్టే విధంగా ప్రవర్తించకూడదని హితవు పలికారు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. శాంతి-భద్రత కోసం సక్రమ ప్రవర్తన ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్యాంగ్ యాక్టివిటీలు, మద్యం -మత్తు పదార్థాల దుర్వినియోగం, దౌర్జన్యాలు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకునేలా సానుకూల దిశగా సాగాలని అధికారులు ప్రోత్సహిస్తూ సూచనలు చేశారు.


రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

## మాజీ ఎంపీటీసీ సి రామచంద్ర మృతి
### భౌతికయానికి నివాళులర్పించిన బొమ్మన శ్రీరామ్ రెడ్డి

శింగనమల ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి. జలాల పురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీ సీసి.రామ చంద్రఆదివారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శింగనమల మండలమాజీ సింగిల్ విండో అధ్యక్షులు. వైస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి. వైఎస్ఆర్సిపి నాయ కులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట నారాయణ, లక్ష్మి రెడ్డి, శివ, రాజు తదితరులు సి రామచంద్ర భౌతిక యానికి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకిత భావం, గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మ రణీయమని పేర్కొన్నారు. చర్మలరామచంద్రమృతి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధై ర్యం కలగాలని గ్రామ ప్రజలు ప్రార్థించారు.


సి. రామచంద్ర


భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న బొమ్మన శ్రీరామ్ రెడ్డి

## ఘనంగా భాష్యం విద్యాసంస్థల వార్షికోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అనంతపురంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో భాష్యం విద్యా సంస్థల్లో వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదిస్తూ తల్లిదండ్రులు మైనర్ విద్యార్థులకు వాహనాలను ఇవ్వకూడదని అలా ఇచ్చినచో వాటికి భారీ జరిమానాలతో పాటు చట్టరీత్యా చర్యలు ఉంటాయని దీనిని గమనించి తల్లిదండ్రులు విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. భాష్యం విద్యార్థులు అని రంగాల్లో పోటీ పడుతున్నారని ఇక్కడ విద్యను అభ్యసించడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలకు 100హాజరైన విద్యార్థులకు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను వీర్రాజు గారి చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు యోగ ప్రదర్శనలు వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. విద్యార్థులు తల్లిదం డ్రులు ఈ కార్యక్రమం పట్ల తమ హర్షాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేతరం, అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవి వర్మ, ప్రిన్సిపల్స్ బాలకృష్ణ, అశోక్ కుమార్, హెచ్ఎం జోత్స్నా, సిబ్బంది విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


వార్షికోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని కూరగాయల మార్కెట్ సర్కిల్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వద్ద "మన ఊరు మన జెండా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి. ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.వి.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత 12 ఏళ్ల పరిపాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకా లను వివరించారు. ఈ కా ర్యక్రమ ంలో మాజీ నియో జక వర్గ కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్య క్షులు శింగరి లక్ష్మినారాయణ, పృథ్వినాథ్‌రెడ్డి, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, రూరల్ అధ్య క్షులు శేషానందరెడ్డి, ప్రధాన కార్యదర్శులు జుటూరు ఓబిరెడ్డి, ఎం.వెంకటసుబ్బయ్య, గంగాధర్‌యాదవ్, ఉపాధ్యక్షులు జి.ఎస్. ఆనందరావు, డి.వంశీ, ఖాజా భాను, చిన్న బయ్యన్న, కార్యదర్శులు ఎం.నాగేశ్వరావు, డి.ఈశ్వర్ నారాయణ, నందగోపాల్, డి.నాగసు బ్రహ్మణ్యం, గిరిజన మోర్చా అధ్యక్షులు ఏ.సురేష్ కుమార్, సీనియర్ నాయ కులు, పోలింగ్ బూత్ అధ్య క్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

పుట్లూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

పుట్లూరు మండలం రంగమనాయునిపల్లి గ్రామంలో పిల్లిల్ల వీరేంద్ర (26) అనే యువకుడు తన మేనమామ ఇంటిలో శనివార ం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. వీరేంద్ర డిగ్రీ వరకు చదివి ప్రస్తుతం కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. పనుల ద్వారా వచ్చిన డబ్బుతో గత ఏడాది నుండి మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించిన సమయంలో ఇంటికి వెళ్లకు ఒడా ఉండేవాడు. ఈ విషయంపై తల్లిదండ్రులు మందలిస్తారనే భయ ంతో మనస్తాపానికి గురైన వీరేంద్ర తన మేనమామ ఇంటిలో బెడ్‌షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి పిల్లిల్ల ఒబులేసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


మృతి చెందిన వీరేంద్ర

## అగ్ని ప్రమాదాలపై ఆసుపత్రుల్లో అవగాహన

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అగ్ని మాపక వారోత్సవాల్లో భాగం గా 6వ రోజు ఆదివారం తాడిపత్రిలోని ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలపై సిబ్బంది, డాక్టర్లకు ఫైర్ ఆఫీసర్ మోహా న్‌బాబు ఆధ్వర్యంలో సిబబ్బంది అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పట్టణంలోని అపెక్స్, ఏఎస్ఆర్ ఆసుపత్రుల సిబ్బంది, డాక్టర్లకు అగ్నిమాపక వారోత్సవాల విశిష్టతను, ఆసుపత్రుల్లో తీసుకోవాల్సి న అగ్నిమా పక జాగ్రత్త లను కరపత్రాలు మరియు గోడపత్రికల ద్వారా వివరించారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర సమయంలో తీసుకోవాల్సి న చర్యలపై సిబ్బందికి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, ఆయా ఆసుపత్రుల సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

## అశ్వత్థనారాయణస్వామికి విశేష పూజలు

పెద్దపప్పూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అశ్వత్థనారాయణస్వామికి అర్చకులు సుధీర్‌కుమార్‌శర్మ, అనిల్‌కుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు అర్చనలు, మహామంగళహారతి, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, సిబ్బంది గురప్ప, అరుణ్ పాల్గొన్నారు.


అశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

## వివాహానికి ఆర్థిక సహాయం

శింగనమల,
ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగుల గు డ్డం గ్రామానికిచెందిన వైఎస్ఆర్సి పి నాయకుడు దాసరి వెంకట రమణ ఆదివారం కర్నూలు జిల్లా ఆలూరు మండలం చింతకుంట గ్రామానికి చెందిన రమాదేవి. నాగ రాజుల కుమార్తె వివాహానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయ ం అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రమాదేవి కుమార్తె వైవాహక జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలోశరత్ రెడ్డి.మల్లికార్జున. ఆది.మురళి. భాస్కర్. మల్లి. లక్ష్మణ. మళ్ళీ.తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందిస్తున్న దాసరి వెంకటరమణ

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ ఖాద్రీషుని ఆలయంలో పూజలు

కదిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ ప్రముఖ ప్రసిద్ది గాంచిన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శని, ఆదివారం కదిరి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్‌కు ఇటీవల శస్త్ర చికిత్స నిర్వహించారని అనంతరం 10 రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యు లు సూచించారన్నారు. ప్రజల క్షేమం కోసం పరితపించే మనస్తత్వం కలిగిన నాయకులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడి సంపూర్ణ ఆరోగ్యం కలగాల ని, మునుపటిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలో ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్, చలపతి, చిన్నపరెడ్డి, రవికుమార్, రామ్మోహన్, ఇరాన్, న్యాయవాదులు రవీంద్ర, సాయి వర్షినిలు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు

## డా.బత్తల హరి ప్రసాద్ నివాసంలో తేనేటి విందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

కదిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ వైసిపి నాయకులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రాయదుర్గం నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ బత్తల హరి ప్రసా ద్ నివాసంలో ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, యావద కార్పొరేషన్ మాజీ చైర్మన్ హరీష్ యాదవ్, వైసిపి బిసి జోనల్ విభాగం వర్కింగ్ ప్రెసిడె ంట్ బిసి రమేష్‌గౌడ్, కె.విజ య్‌భాస్కర్‌రెడ్డి, అఖిల్‌లు తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్ర మాలను చర్చించారు. అనంతరం డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర నాయకులకు దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి నరసింహగౌడ్, మాజీ కౌన్సిలర్ ఖతీఫ్, షబ్బీర్, కాంట్రాక్టర్ బాబా, మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఖలందర్, మాజీ సర్పంచు షమీవుల్లా, జాకీర్, అంజి, బావాజీలు పాల్గొన్నారు.


బత్తల నివాసంలో తేనేటి విందులో పాల్గొన్న వైసిపి రాష్ట్ర నాయకులు

## అమీర్ నర్సింగ్ హోంలో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు

కదిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఆరవరోజైన అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాల అమీర్ నర్సింగ్ హోంలో అగ్ని ప్రమాదాలపై కదిరి అగ్నిమాపక శాఖ అధికారి కె.మాబు సుబహాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాలకు విచ్చేసిన ప్రజలకు, వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదా లు సంభవించినప్పుడు వాటి నివార ణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై క్షుణ్ణంగా వివరించారు. అనంతరం కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

## సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు
### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. రాయలసీమకు హంద్రీ నీవా ద్వారా 53 టీఎంసీలు తెచ్చి జిల్లాలలో చెరువుల ద్వారా రైతులకు నీళ్లు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కింది, సాగు మరి తాగు నీటి ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా పోలవరం పరుగులు పెడుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్స్ ద్వారా బడుగు బలహీనవర్గాలకు, రెండు సంవత్సరాలలోనే రాష్ట్ర వ్యాప్తంగా 500 కోట్లు ప్రజలకు ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశులు, వెంకటరమణ బోర్వెల్స్ అధ్యక్షుడు కదిరప్ప, తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## గ్రామ మాజీ సర్పంచ్ మూలి లక్ష్మీకళ లోకనాథ్‌రెడ్డిని ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

అనంత రూరల్ మండలం కామారు పల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకళ లోకనాథ్ రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమం గ్రామ ప్రజలు, పెద్దలు, నాయ కులు కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. రెడ్డి, మాజీ సర్పంచ్ మూలి లక్ష్మి కళ లోకనాథ్ రెడ్డి ని, గ్రామ మాజీ సర్పంచులు, వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ రజిత రామ కృష్ణరెడ్డి, నాయకులు బంధుమిత్రులు, గ్రామ పెద్దలు పూల మాలలు వేసిశాలువకప్పి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడు తూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజ వర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశానో, అదే విధంగానే ఐదు సంవ త్సరాల పదవీ కాలంలో గ్రామాన్ని అభి వృద్ధి బాటలో నడిపించడంతో పాటు, గ్రామంలోని ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటు వంటి ఇబ్బందులు వచ్చిన వాటిని తక్షణమే పరిష్కరించి నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించిన ఘనత గ్రామ మాజీ సర్పంచ్‌గా మూలిలక్ష్మి కళ లోకనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకే చెందిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మూలి లక్ష్మి కళ లోకనాథ్రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం గ్రా మ ప్రజలు మా మీద నమ్మకంతో ఓటు వేసి గెలిపించి నన్ను గ్రామ సర్పంచ్ గా ఎంపిక చేయడం జరిగిందని గ్రామ ప్రజల నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా గ్రామ సర్పంచిగా గెలిచిన సమయము నుంచి నేటి వరకు గ్రా మ అభివృద్ధి ధ్యాయంగా పని చేసి గ్రామ ప్రజలకు మౌలిక సదు పాయలు కల్పించడం తోపాటు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి తమ వంతుకృషిచేయడం జరిగిందన్నారు. నాకు ఐదు సంవత్సరాల పదవీ కాలం కట్టబెట్టిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరు నాకృ తజ్ఞతలుతెలియ జేయడం తోపాటు రుణపడి ఉంటా మన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచులు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ, మండల కన్వీనర్లు, మాజి సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


సన్మాన సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

## విచారణకు రండి..!
### ఇన్చార్జి జేడీఏ రవికి ఉత్తర్వులు పంపిన కమీషనరేట్ కార్యాలయం.
### ఆరోపణలపై 22, 23 తేదీల్లో విచారణ చేయనన్న కమిషనరేట్ జేడీఏ విజయభారతి.



**అనంతపురం రూరల్ , ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

అనంతపురం ఇన్చార్జి జేడీఏ రవిపై ఈ నెల 22, 23 తేదీల్లో విచారణ జరగ నుంది. ఇక్కడ జేడీఏగా పనిచే సిన ఉమామహేశ్వరమ్మ గత ఏడాది డిసెంబరు నెలా ఖరులో పదవి విరమణ చెందారు. దీంతో తాడిపత్రి డివిజన్ ఏడీఏ రవికి ఇన్చార్జి జేడీఏగా బాధ్య తలు అప్పగించారు. ఆయనపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ వ్యవ సాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఇటీవల ఫిర్యాదు చేశారని సమాచా రం. హిందూ పురం, తాడిపత్రి, అనంతపురం ఏడీఏగా రవి పనిచేసిన సమయాల్లో అనేక అక్రమాలకు పాల్ప డినట్లు దగ్గుపాటి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. దీంతో విచారణ అధికారిగా కమి షనరేట్, జేడీఏ విజయ భారతిని నియమించారు. తాను విచారణ నిమిత్తం ఈ నెల 22, 23 తేదీల్లో వస్తున్నానని ఇన్చార్జి జేడీఏ రవి, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జి జేడీఏ కృష్ణయ్యకు ఆమె సమాచారం పంపారు. ఈ నెల 22వ తేదీన అనం తపురం జేడీఏ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు జరిగే విచారణకు హాజరుకావాలని ఆదే శించా రు. ఇదే క్రమంలో అనంతపురం, తాడిపత్రి డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, సిబ్బంది, డీలర్ల సంఘం నాయకులు విచార ణకు హాజరయ్యేలా సమాచా రం ఇవ్వాలని సూచించారు. ఈ నెల 23వతేదీ హి ందూపురం ఏడీఏ కార్యాలయంలో జరిగే విచారణకు డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, శ్రీ సత్య సాయి జిల్లా డీలర్ల సంఘం నాయకులు హాజరయ్యేలా సమాచారం అందించాలని ఇన్చార్జి జేడీఏ కృష్ణయ్యను ఆదేశించారు. కాగా, ఇన్చార్జి జేడీఏ రవికి విచారణ అధి.కారి పంపిన సమాచారాన్ని బయటకు పొక్క కుండా జేడీ ఏ కార్యాలయంలో పనిచేసే కొందరు అధికారులు తొక్కి పెట్టారు. మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తే, తమకేమీ తెలియదని తప్పిం చుకునే ప్రయత్నం చేయడం గమనార్హం.

## స్టీల్ ఫ్యాక్టరీ కన్నతల్లి లాంటిది
### - ఫ్యాక్టరీకి నష్టం చేకూర్చే పనులు మా జీవితంలో చేయడం జరగదు
### - కమ్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రంగనాథ్

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం చల్లవారిపల్లి సమీపంలో ఉన్న అర్జాస్ స్టీల్ ప్లాంట్ మా గ్రామాలకు కన్నతల్లి లాంటిదని ఫ్యాక్టరీకి నష్టం చేకూర్చే పనులు మా జీవితంలో చేయడం జరగదని టిడిపి నాయకులు, కమ్మ సంఘం రాష్ట్ర కార్య దర్శి కాకర్ల రంగనాథ్ పేర్కొన్నారు. స్థానిక నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్జాస్ స్టీల్ ప్లాంట్‌పై తాము పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేశామన్న ఆరోపణలపై వివరణ ఇచ్చారు. అర్జాస్ స్టీల్ ప్లాంట్ చుట్టుపక్కల గ్రామాలకు కన్నతల్లి లాంటిద న్నారు. ప్లాంట్‌పై పొల్యూషన్ బోర్డుకు ఫిర్యాదు చేశా మన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. పొల్యూ షన్‌పై ఇప్పటివరకు ఏ అధికారికి ఫిర్యాదు చేయలేదని, తాము ఫిర్యాదు చేసినట్లు నిరూపిస్తే క్షమాపణలు చెప్పేందుకు సిద్ధమన్నారు.

తాడిపత్రిలో ప్రశాంతతను కాపాడడంలో నేను మొదటి స్థానంలో ఉంటానన్నారు. ఫ్యాక్టరీ ఏర్పా టు వల్ల భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకా శాలు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశామ న్నారు. ఉపాధి కోసం ముందుకు వచ్చిన వారి దరఖా స్తులను మాత్రమే కంపెనీకి అందజే శామన్నారు. గత 10-12 ఏళ్లుగా కాంట్రాక్టు కింద పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరడం జరిగిం దన్నారు. ప్లాంట్‌కు నష్టం తీసుకురావాల్సి న అవసరం నాకు లేదని, నాకు కాంట్రాక్ట్‌లు కావాలంటే ఇతర రాష్ట్రాల్లో చేసుకునే సత్తా ఉందన్నారు. ప్లాంట్‌లో టెండర్లు సిస్టం అమలు చేయాలని కోరానని, ఎవరైతే తక్కువ ధరకు టెండర్ వేస్తారో వారికి కాంట్రాక్టులు ఇవ్వాలని ఫ్యాక్టరీ యాజమాన్యానికి చెప్పడం జరిగిందని ఆయన తెలియజేశారు.


మాట్లాడుతున్న కాకర్ల రంగనాథ్

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం కోమలి రైల్వే ట్రాక్ సమీపంలో నాగేంద్ర (40) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాగేంద్ర మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


మృతి చెందిన నాగేంద్ర

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

పుట్లూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పుట్లూరు మండల కన్వీనర్ గుత్తా శ్రీనివాసులనాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్లూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


గుత్తా శ్రీనివాసులనాయుడు



04ATP19_04ATP19.qxd 19-04-2026 PM 11:05 Page 1



# నీటి సంరక్షణతో...గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలి

## - జలధారలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి...మంత్రి సవిత

గోరంట్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

గోరంట్ల మండలం రెడ్డిచెరువుకట్ట వద్ద జలధార-జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆదివారం పరిశీలించారు. గ్రామాల్లో నీటి నిల్వలను పెంచడం అత్యంత అవసరమని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, కాలువలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. నీటి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికారులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తేనే జల ధార కార్యక్రమం విజయవంతమవుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ సోమశేఖర్, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, నిమ్మల శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న మంత్రి సవిత



యంత్రాలతో పనులు ప్రారంభిస్తున్న మంత్రి

# అన్ని వర్గాల ప్రజా సంక్షేమం - అభివృద్ధి కోసం బిజెపి కృషి

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం పర్యటనలో భాగంగా కోటవీధిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను ప్రారంభించి బిజెపి జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా బళ్లారి మిట్ట వద్ద, కొల్లాపూర్ అమ్మగుడి సమీపంలో ఏర్పాటు చేసిన బిజెపి జెండా దిమ్మలను కూడా మంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో భారతీ య జనతా పార్టీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. నేడు 18 కోట్లకు పైగా సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఎదిగిందని పేర్కొన్నారు. "మన ఊరు-మన జెండా" కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్, ఆది నారాయణ, బంగారం మల్లారెడ్డి, చెక్కా సుబ్రహ్మణ్యం, అరుణ, గంగా ధర్, వెంకటేష్, తలారి కిష్టప్ప, బండి సుధతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి సత్య కుమార్ యాదవ్ బిజెపి జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించాలి

## - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ నాలుగవ మహాసభ అనంతపురం గనినాయక్ భవనంలో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గయానంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య ప్రైవేటీకరణ కాషాయకరణ చేయడం కోసం బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుంది అందులో భాగంగానే ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో నాశనం చేస్తుంది. సెంట్రల్ యూని వర్సిటీలకు కేటాయించవలసినటువంటి బడ్జెట్ కేటాయించుకోకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ సెంట్రల్ యూనివర్సిటీలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ అనేక సమస్యలు నడుమ విద్యను అభ్యాసం చాల్సిన పరిస్థితి సెంట్రల్ యూని వర్సిటీలో ఏర్పడిందన్నారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ చదువుకునే విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇప్పటికే కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను పక్కదోవ పట్టిస్తూ వేల కోట్ల రూపాయలు వసూళ్లు చేసుకుంటున్నారు అటువంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అదే విధంగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి డిగ్రీ కళాశాలలో ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలి డిగ్రీ విద్య అందరికు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు గిరి, నగర అధ్యక్ష కార్యదర్శులు శివ, భీమేష్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షురాలు అన్న అన్నన్, ఎస్కే యూనివర్సిటీ కార్యదర్శి శాంతిరాజ్, ఎస్కే యూ నివర్సిటీ నాయకులు పవన్ నాగేంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్

# ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బమ్మ

## - నాయకులు, మహిళా నాయకురాళ్ళతో కలిసి వెంకటాపురంలో ఎమ్మెల్యేతో మర్యాదపూర్వక భేటీ - తనకు పదవి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు - పార్టీ కోసం మరింత బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సునీత సూచన

రామగిరి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పాళ్యం రామసుబ్బమ్మ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో భేటీ అయ్యారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మండల నాయకులు, నియోజకవర్గం మహిళా నాయకురాళ్లతో వెళ్లి ఆమె ప్రత్యేకంగా కలిశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామానికి చెందిన పాళ్యం రామసుబ్బమ్మ పార్టీలో మహిళా విభాగంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రశాంతి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా, హిందూపురం పార్లమెంటు మహిళా ప్రధాన కార్య దర్శిగా పనిచేశారు. తాజాగా ఆమె రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో మహిళా నాయకులు, మండల నియోజకవర్గ నాయకులతో పాటు వెంకటాపురం వచ్చి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి వచ్చేలా చేసి నందుకు ధన్యవాదాలు తెలి పారు. భవిష్యత్తులో ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో పాటు పార్టీకి మంచి పేరు వచ్చే విధంగా ప ని చేస్తానని రామసుబ్బమ్మ అ న్నారు. పార్టీలో మరింత కీల కంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్ర భుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని జనంలోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ పదవి పార్టీ ఎంతో నమ్మకంతో మీకు ఇచ్చిందని దానిని నిలబెట్టుకునేలా పనిచేయా లన్నారు.



నాయకులు, మహిళా నాయ కురాళ్ళతో ఎమ్మెల్యే పరిటాల సునీత

# సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో రక్తదాన శిబిరంలో భారీ ఏర్పాట్లు

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఏర్పాట్ల పరిశీలన

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కళ్యాణదుర్గం పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, టీడీపీ మరియు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. రేపటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకల నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై మంత్రి, ఎమ్మెల్యే కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ఏర్పాట్లు, వేదిక సన్నాహాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో భోజనం అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా యాదవ్ సోదరులు కూడా మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యప్రసాద్, ఎమ్మెల్యే సురేంద్రబాబు



మంత్రి సత్య కుమార్ యాదవ్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

# వైసిపిలో యువతకు పెద్ద పీట

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్ద పీట వేయడం జరుగుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైసిపి జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా నియమితులైన అమర్‌నాథ్‌రెడ్డి ఆదివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకరటామిరెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపి అధికారంలో ఉన్న సమయంలో గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను, వాలెంటరీ వ్యవస్థను ప్రవేశ పెట్టి లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తున్న యువకులపై అక్రమ కేసులు బనాయించి వేదిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను యువజన విభాగం ప్రజల్లోకివిస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. రానున్న అన్ని ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా యువజన విభాగం కీలకంగా పని చేయాలని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత అనంత చం ద్రారెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, బిసి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్‌గౌడ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మధన్‌మో హన్‌రెడ్డి, బూత్ విభాగం జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, బూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గోగుళరాధకృష్ణ, మైనార్టీ విభా గం నగర ఉపాధ్యక్షులు ఆసి ఫ్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు వినిత్‌లతో పా టు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.



యువజన విభాగం నేతలతో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన దివ్య అనే చిన్నారి కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఈ ఘటనపై స్థానిక నాయకులు సమాచారం ఇవ్వడంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వెంటనే స్పందించారు. చిన్నారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించేందుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా, చిన్నారిని ఆసుపత్రికి చేర్చేందుకు అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

# మహిళల ఆర్థిక స్వావలంబన సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంది



ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి సత్య కుమార్‌కు తినిపిస్తున్న కాలవ



సమావేశం లో మాట్లాడుతున్న ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్





12కోట్లతో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో భవన నిర్మాణానికి బోర్డు ఆవిష్కరణ చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే లు



సమావేశానికి హాజరయిన ప్రజలు మహిళలు కార్యకర్తలు అభిమానులు

**మొదటిపేజీ తరువాయి...** భవిష్యత్తుకు భరోసానిచ్చే ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాలను సైతం పక్కన పెట్టి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. అభివృద్ధి ముసుగులో విధ్వంసం సృష్టించిన వారికి 2024 ఎన్నికల్లోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. రఫా..రఫా అంటూ ఈసారి వస్తే గుంతతీసి భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ.. ఈ ప్రాంత రైతాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కాలవ శ్రీనివాసులు కృష్ణా జలాలను భైరవానితిప్ప ప్రాజెక్టుకు తరలించే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారని, దీనిని సకాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రంతో ఉన్న సంబంధాలను ఉపయోగించుకుని మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి నిధులు తీసుకొస్తున్నారని ప్రశంసించారు. చంద్రబాబు నాయుడు వంటి విజనరీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఆయన పుట్టినరోజు సందర్భంగా పది రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రగతి పండుగ నిర్వహిస్తున్నట్లు వివరించారు. పది రోజులుగా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలు సోమవారంతో ముగియనున్నాయన్నారు. సోమవారం నిర్వహించబోయే చండీదేవి హోమంలో పాల్గొనాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు.హనుమంత రెడ్డి, వైస్ ఛైర్మన్ మిద్దింటి దానవేంద్ర, తహశీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ జయరాములు, వైద్యాధికారి డాక్టర్ రమేష్,యువత కురుబ రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కురుబ గిరిమల్లప్ప,తాజా మాజీ సర్పంచ్లు, ఎంపిటిసి లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల్లో సందిగ్ధత..అధికారులదే బాధ్యత..!



రెవెన్యూ కార్యాలయం వద్ద రైతుల తాపత్రయం



4 ఎకరాల్లో పండ్లతోటను కోల్పోనున్న కుందనకోట విరూపాక్షిరెడ్డి



ఉన్న భూమినంతటినీ కోల్పోనున్న చింత లాయపల్లి కృష్ణాంజనేయులు



4.27 ఎకరాల్లో కుంకు డు చెట్లను కోల్పోనున్న కుంద నకోట వెంకట రంగారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** భయపడాలా అనే పరిస్థితి అన్నదాతల్లో నెలకొంది. మొన్నటి వరకు ఇంకా ప్రాజెక్టు పనులు ప్రారంభం కాలేదులే అనే అభిప్రాయంతో ఉన్న అన్నదాతలకు ఈ నెల 1న భూసేకరణపై వెలువడిన ఓ పత్రికా ప్రకటన కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భూసేకరణలో చెల్లించనున్న పరిహారంపై అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు యాడికి లోని రెవెన్యూ కార్యాలయం చుట్టూ, అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తాపత్రయంతో తిరుగుతున్నారు. గతంలో ఓ సిమెంటు కర్మాగారం తమకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లో ఒకరికి తప్పని సరిగా ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ పత్రాలిచ్చి కూడా మొండి చేయి చూపించిందని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఉన్న ఉపాధిని కోల్పోయి, ఆశించిన ఉపాధి దక్కక తమ కుటుంబాల పరిస్థితి ఏమిటనే వాదన రైతుల నుంచి వినిపిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి గరిష్ఠ నిర్మాణ పనుల సమయంలో అవసరమైన 700 మందిలో 70% మందికి అంటే 490 మందికి మాత్రమే స్థానికులకు ఉపాధి కల్పిస్తామని ప్రాజెక్టు నివేదికలో పేర్కొన్నారు. అయితే శాశ్వత ప్రాతిపదికన ఎంత మందికి ఏ ప్రాతిపదికన ఇస్తారనే స్పష్టత లేకపోవడం కూడా రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. మొత్తానికి ప్రభుత్వం చెల్లించే ధర తమకు సమ్మతమైతేనే భూములిస్తామని,

లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కొందరు రైతులు పేర్కొంటున్నారు. బలవంతపు భూసేకరణకు అంగీకరించేది లేదని మరి కొందరు రైతులు తెగేసి చెబుతున్నారు. ఇక డి.పట్టా భూముల రైతుల పరిస్థితి కూడా త్రిశంకు స్వర్గాన్ని తలపిస్తోంది. ఇక్కడ 66.18% మంది వ్యవసాయం, దాని అనుబంధ శాఖలపై ఆధారపడి జీవిస్తుండటం విశేషం.

**ః ఇక్కడి భూమికి ప్రాధాన్యత..!** ప్రజా ప్రయోజనార్థం 'ఏపీ జెన్‌కో కమలపాడు పంపుడ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టు' ఏర్పాటు కోసం సుమారు 899 ఎకరాల భూమి అవసరం. ఇందులో 398.32 ఎకరాలు పట్టా భూములు కాగా 500 ఎకరాలకు పైగా ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతం 234 మీ. నుంచి 613 మీ. ఎత్తులో ఉండటం, దేశంలో రెండో అతిపెద్ద పురాణ బేసిన్ కావడం, ఇక్కడ నిర్మించే కమలపాడు పీఎస్‌హెచ్‌పీ ఎగువ, దిగువ రిజర్వాయర్లకు నీరందించే 0.65 టీఎంసీల నీటి సామర్థ్యమున్న పెండేకల్లు రిజర్వాయరు 14 కి.మీ. దూరంలో ఉండటం వంటి బహుళ ప్రయోజనాలు ఇక్కడ ఉండటంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నట్లు తెలుస్తోంది.

**ః మార్కెట్ ధరే చెల్లిస్తారనే వదంతులతో ఆందోళనగా ఉంది- విరూపాక్షిరెడ్డి, కుందనకోట.**

నాకున్న 4 ఎకరాల్లో 740 నారింజ, 600 ఎర్రచందనం వంటి ఇతరత్రా పంటలు కూడా సాగు చేస్తూ ఫెన్సింగ్ కూడా వేశాను. ప్రస్తుతం ఈ భూమి అంతా భూసేకరణలో పోతుందని అధికారులు తెలిపారు. బయట ప్రభుత్వ మార్కెట్ ధర కాని, రెండు రెట్లు ఎక్కువ కాని మాత్రమే చెల్లిస్తారనే వదంతులు వినిపిస్తున్నాయి. మా పక్కనే ఉన్న కౌలుపల్లిలో సమీప సిమెంట్ పరిశ్రమ వాళ్లు ఎకరా రూ. 30 లక్షలతో కొనుగోలు చేశారు. కనీసం ఆ ధరకు సమీప ధర చెల్లించినా మాకు ప్రయోజనమే.

**ః ఉన్న భూమంతా పోతోంది, ఉపాధైనా కల్పిస్తే మంచిది- కృష్ణాంజనేయులు, చింతలాయపల్లి.**

మా కుటుంబానికి ఉన్న 18 ఎకరాలకు పైగా భూమి అంతా భూసేకరణలో పోతోంది. మా కుటుంబానికి అంతటికీ ఇక ఏ ఆధారం ఉండదు. మా కుటుంబంలో బీటెక్ చదివిన వారున్నారు. ఉపాధికి భరోసా ఇచ్చి మేము ఆశించిన స్థాయిలో పరిహారం చెల్లిస్తే ప్రాజెక్టుకు భూములివ్వడానికి మేము సిద్ధమే.

**ః భూముల ధరలో మాదే తుది నిర్ణయం కావాలి-బత్తుల వెంకట రంగారెడ్డి, కుందనకోట.**

అధికారులు మార్కెట్ ధర చెల్లిస్తామంటే మేము భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేము. భూముల ధరలో మాదే తుది నిర్ణయం కావాలి. కొందరు మా భూములు ఎందుకూ పనికిరావని హేళన చేస్తున్నారని వినిపిస్తోంది. పనికిరాని భూములైతే మా భూములను ఎందుకు సేకరిస్తున్నారో వారికే తెలియాలి. ధరపై దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అధికారులు, రైతుల మధ్యనే చర్చలు సాగాలి.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడి నేతృత్వంలోనే సాధ్యం: ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి...** జీవనాడిగా భావించే బీటీపీ ప్రాజెక్టు మంజూరుకు కాలువ శ్రీనివాసులు చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఆయన నిరంతరం అధికారుల నుంచి ముఖ్యమంత్రి వరకు పర్యటిస్తూ కృషి చేయడం ఆదర్శమని కొనియాడారు. బీటీపీ కాలువ పూర్తి చేయడమే కాకుండా ప్రతి చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకుంటే రైతులకు మరింత మేలు జరుగుతుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందస్తు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.